క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక

ఖమ్మంఅర్బన్: ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నూతన కమిటీని శుక్రవారం బంజారా భవనంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధరావత్ రామ్మూర్తినాయక్ అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తేజావత్ శివాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శిగా బానోత్ చంద్రం, కార్యదర్శిగా బానోత్ పుల్‌సింగ్ నాయక్, ఉపాధ్యక్షుడిగా నునావత్ మోహన్‌దాస్ నాయక్, జిల్లా మహిళా అధ్యక్షురాలిగా బానోతు తారాబాయి నియమితులయ్యారు. ఈమేరకు నియామక పత్రాలను అందించి అభినందించారు.

గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కండి

నేలకొండపల్లి: పంచాయతీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోనాయిగూడెం సర్పంచ్ పెంటమళ్ల పుల్లమ్మ కోరారు. మండలంలోని కోనాయిగూడెం పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. పంచాయతీలోని వివిధ సమస్యలపై చర్చించారు. ఈ సభలో పంచాయతీ కార్యదర్శి బోళ్ల వీరబాబు, వార్డు సభ్యుడు జంగం లక్ష్మీనారాయణ, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ తిగుళ్ల భాస్కర్ పాల్గొన్నారు.

ధ్వజ స్తంభ పునఃప్రతిష్ఠకు రూ.2లక్షల విరాళం


విరాళం అందజేస్తున్న ఎమ్మెల్యే సతీమణి విజయమ్మ

తిరుమలాయపాలెం: మండలంలోని సుబ్లేడు శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో ధ్వజ స్తంభ పునఃప్రతిష్ఠ కార్యక్రమానికి పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి అందించిన రూ.2లక్షల ఆర్థిక సాయాన్ని ఎమ్మెల్యే సతీమణి విజయమ్మ శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ప్రతాపని సోమయ్య, సొసైటీ డైరెక్టర్ కేశరాజు శ్రీలత మాజీ సర్పంచ్ భూక్యా వీరన్న తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యాన 20న సెమినార్

ఖమ్మంమయూరిసెంటర్: భారతదేశ ఆర్థిక వ్యవస్థ అదానీ కుంభకోణం అనే అంశంపై ఈ నెల 20న సెమినార్ నిర్వహించనున్నట్లు సీపీఐ స్టడీ సర్కిల్ బాధ్యుడు జమ్ముల జితేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం సాయంత్రం 4 గంటలకు స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో సెమినార్ ప్రారంభమవుతున్న ఈ సెమినార్‌కు ముఖ్య అతిథిగా ప్రముఖ ఆర్థిక రంగం విశ్లేషకుడు డి.పాపారావుతో పాటు సీపీఐ నాయకులు బాగం హేమంతరావు, పోటు ప్రసాద్‌లు హాజరవుతారని తెలిపారు.

చికిత్స పొందుతున్న కూలీ మృతి

ఖమ్మంఅర్బన్: నగరంలోని రామన్నపేటకు చెందిన కూలీ ఎస్.శివకుమార్(34) ఎలుకల మందు తాగగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. కొంతకాలంగా శివకుమార్‌కు ఆయన భార్యతో ఘర్షణ జరుగుతుండగా ఈనెల 11న రాత్రి మద్య మత్తులో ఎలుకల మందు తాగాడు. దీంతో ఆయనను ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. ఘటనపై ఆయన భార్య ఇచ్చిన ఫిర్యాదుతో శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఖమ్మం అర్బన్ పోలీసులు తెలిపారు.

ప్రజలు బీజేపీని కోరుకుంటున్నారు

ఖమ్మం మామిళ్లగూడెం: తెలంగాణలో ప్రజలు బీజేపీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని బీజేపీ రాష్ట్ర నాయకుడు మట్టా దుర్గాప్రసాద్‌రెడ్డి అన్నారు. జనగోస–బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం త్రీటౌన్ గాంధీచౌక్‌లో శక్తి కేంద్ర ఇన్‌చార్జ్ సుజాత అధ్యక్షతన, త్రీటౌన్ అధ్యక్షుడు కొణతం లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చారని, దొరల పాలన మాకొద్దు అనేభావనకు ప్రజలు వచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి దోకుపర్తి రవీందర్‌కుమార్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అనిత, దాస్, మృత్యుంజయ, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	సార్
వినోద	వినరో భాగ్యము విష్ణుకథ
సాయిరాం	ఆన్ట్ మ్యాన్ (తెలుగు)
ఆదిత్య	ఆన్ట్ మ్యాన్(ఇంగ్లిష్)
శ్రీనివాస	వాల్తేరు వీరయ్య
సుందర్	అమిఘోస్

- ఖమ్మం గాంధీచౌక్

జాతరెళ్లి పోదాం..

నేడు మహాశివరాత్రి జాతర

- తెల్లవారుజాము నుంచే శైవక్షేత్రాల్లో అభిషేకాలు
- స్వామి వారి దర్శనానికి బారులుదీరనున్న భక్తులు
- ఉపవాసం, జాగరణలు ప్రత్యేకం
- ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ కమిటీ నిర్వాహకులు


ముస్తాబైన ఖమ్మంలోని శ్రీగుంటుమల్లేశ్వర స్వామి ఆలయం

ఖమ్మంగాంధీచౌక్: మహాశివరాత్రికి శివాలయాలు భక్తులకు పరవశింపజేసేందుకు ముస్తాబయ్యాయి. నేటి(శనివారం) తెల్లవారుజామునుంచే శివరాత్రి వేడుకలు ప్రారంభమయ్యాయి. శివుడు లింగాకారంగా ఆవిర్భవించిన రోజున శివరాత్రి పర్వదినాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా ఉండడంతో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అన్ని దేవాలయాల వద్ద విస్తృత ఏర్పాటు చేశారు. ఈ పండుగ ప్రధానంగా బిల్వ ఆకులు శివుడికి సమర్పిస్తారు. భక్తులు ఉపవాసం, రాత్రంతా జాగరణ చేయటం కోసం ఆలయ కమిటీలు సకల సౌకర్యాలు ఏర్పాట్లు చేసే పనిలో నిమగ్నమయ్యాయి. మరోవైపు మహాశివరాత్రి రోజున రాత్రంతా శివ పూజలు, అభిషేకాలు, అర్చనలు, శివలీలా కథా పారాయణాలు తదితర వాటితో పాటు అత్యంత పవిత్రంగా నిర్వహించే లింగోద్భవ పూజల్లో పాల్గొనేందుకు శివ భక్తులు సన్నద్ధమవుతున్నారు.

మూడు రోజుల జాతర..

పలు శివాలయాల్లో శుక్రవారం నుంచే మహాశివరాత్రి మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించనుండగా.. తొలి రోజు (శుక్రవారం) మహాసంకల్పం, గణపతి పూజ, పుణ్యాహవచనం, అంకురార్పణ, నవగ్రహారాధన, రక్షాధారణ, కలశస్థాపన, ధ్వజారోహణ, బలిహరణ, శ్రీ స్వామి వారికి, కల్యాణమూర్తులకు అభిషేకం, శ్రీ అమ్మవారికి కుంకుమార్చన, మహానైవేద్య నీరాజన మంత్ర పుష్పం, తీర్థప్రసాదాల వినియోగం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. రెండో రోజు(శనివారం) స్వామి వారికి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు శివాలయానికి చేర్చటం, ఎదుర్కోలు ఉత్సవం, రాత్రికి స్వామి వారికి కల్యాణ మహోత్సవం, లింగోద్భవకాలాభిషేకం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. చివరిరోజు (ఆదివారం) శ్రీ స్వామి వారికి రుద్రాభిషేకం, అన్నభిషేకం వంటి కార్యక్రమాలను అత్యంత వైభవంగా మేళతాలాలు, కోలాటాలు, నృత్యాలతో గ్రామోత్సవం(ఊరేగింపు) నిర్వహిస్తారు.

ముస్తాబైన ఆలయాలు..

దేవాదాయ, ధర్మాదాయ శాఖ పర్యవేక్షణలో మహాశివరాత్రి మహోత్సవాలకు ఖమ్మం జిల్లాలోని శివాలయాలు విద్యుత్ అలంకరణలతో ముస్తాబై కనువిందు చేస్తున్నాయి. ఇప్పటికే శివాలయాలను భక్తులు దర్శించుకుంటుండగా.. శనివారం భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తే అవకాశం ఉండటంతో ఆలయాల్లో నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఇందుకోసం భక్తులు ఆలయాలకు చేరుకునేందుకు బస్సులు, ఆలయాల నదీ తీరాల్లో వద్ద పుణ్యస్నానాలు చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఖమ్మం రూరల్ మండలం తీర్థాల గ్రామంలోని శ్రీసంగమేశ్వరస్వామి ఆలయం, ఖమ్మం నగరంలోని శ్రీగుంటుమల్లేశ్వరస్వామి ఆలయాల్లో ఈ ఉత్సవాలను వైభవంగా జరగనున్నాయి

ముస్తాబైన శివాలయాలు..


కూసుమంచిలో విద్యుత్ వెలుగుల్లో రామలింగేశ్వరస్వామి ఆలయం


తిరుమలాయపాలెం: ముస్తాబైన సుబ్లేడు శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయం


నేలకొండపల్లి: ముస్తాబైన ఉత్తరేశ్వరస్వామి దేవాలయం


ఖమ్మంగాంధీచౌక్: శ్రీ గుంటుమల్లేశ్వర స్వామి దేవస్థానంలో ప్రారంభమైన వేడుకలు

దారి మళ్లించారు..

రఘునాథపాలెం: మండలం కోయచలక నుంచి ముత్యాలగూడెం గ్రామానికి గల రోడ్డు అధ్వానంగా ఉండడంతో ఖమ్మంరూరల్ మండలం తీర్థాల జాతరకు సులువుగా వెళ్లేందుకు పాపటపల్లి నుంచి వచ్చేలా స్థానిక పోలీసులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి దారి మళ్లించారు. ట్రాఫిక్ సమస్య లేకుండా 80 మంది పోలీసులు, 100 మందికి పైగా వలంటీర్లను ఏర్పాటు చేసినట్లు ఎస్సై రవి తెలిపారు.


ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన దృశ్యం

దివ్యాంగులకు బ్యాటరీ సైకిళ్లు పంపిణీ

కూసుమంచి: పాలేరు నియోజకవర్గంలోని 94 మంది దివ్యాంగులకు బ్యాటరీ సైకిళ్లను శుక్రవారం కూసుమంచిలో ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దివ్యాంగుల సహకార సంస్థ, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ బ్యాటరీ సైకిళ్లను సమకూర్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమాధికారి సంధ్యారాణి, సీడీపీఓ బాలత్రిపుర సుందరితో పాటు ఎంపీపీలు బాణోత్ శ్రీనివాస్‌నాయక్, బొల్లం ఉమ, రమ్య, మంగీలాల్, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఆత్మా చైర్మన్ బాలకృష్ణారెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు.


బ్యాటరీ సైకిల్ అందజేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

లబ్ధిదారులకు చెక్కులు..

నేలకొండపల్లి: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం 51 మందికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, చెరుకు అభివృద్ధి మండలి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ శాంత, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు గండు సతీష్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్‌లు తదితరులు పాల్గొన్నారు.

‘త్రివేణి’లో సైన్స్ ఫెయిర్

ఖమ్మం సహకారనగర్: నగరంలోని త్రివేణి పాఠశాలలో ప్రిన్సిపాల్ పి.రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన శుక్రవారం సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని జిల్లా సైన్స్ అధికారి బి.సైదులు ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు సైన్స్‌పై ఆసక్తి పెంచుకుంటే భవిష్యత్‌లో మెరుగైన అవకాశాలు దక్కుతాయని సూచించారు. అనంతరం కృష్ణవేణి కళాశాల డీన్స్ శేఖర్‌బాబు, చంద్రశేఖర్ మాట్లాడగా.. డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, త్రివేణి–కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, సీఆర్‌ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ శ్రీదేవి పాల్గొన్నారు.

‘ఎస్‌బీఐటీ’లో ముగిసిన శిక్షణ

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ఎస్‌బీఐటీ కళాశాలలో గత మూడు రోజులుగా నియోలిసీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎంప్లాయ్‌బిలిటీ స్కిల్స్ శిక్షణ కార్యక్రమం శుక్రవారంతో ముగిసినట్లు కళాశాల చైర్మన్ జి.కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా సిద్ధం చేసేందుకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ధాత్రి, అకాడమిక్ డైరెక్టర్లు శివప్రసాద్, సుభాష్ చందర్, ప్రవీణ్, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ గంధంశ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

‘నవోదయ’లో వార్షిక క్రీడా దినోత్సవం

కూసుమంచి: పాలేరులోని జవహర్ నవోదయ విద్యాలయంలో 33వ వార్షిక క్రీడా దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు 11వ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సమిత్ కర్కి, లెఫ్టినెంట్ కల్నల్ నవీన్ యాదవ్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించగా.. క్రీడా పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రబాబు, పీడీలు గంగా భవానీ, వేణుగోపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెస్ పోటీల్లో ‘గీతాంజలి’ విద్యార్థిని ప్రతిభ

ఖమ్మం సహకారనగర్: ఖమ్మం జిలాస్థాయి చెస్ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థిని పి.సేతుశ్రీవల్లి తృతీయ బహుమతి సాధించినట్లు గీతాంజలి పాఠశాల కరస్పాండెంట్ టీవీ అప్పారావు తెలిపారు. శుక్రవారం పాఠశాలలో విద్యార్థిని అభినందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ జన్మదిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు టి.పద్మ, టి.అరుణ్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ‘వికాస్’ వార్షికోత్సవం


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మేయర్ నీరజ తదితరులు

ఖమ్మం సహకారనగర్: నగరంలోని వీడీవోస్ కాలనీలోని వికాస్ పాఠశాల 9వ వార్షికోత్సవాన్ని శుక్రవారం రాత్రి నగరంలోని కేఎల్‌సీలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మేయర్ పునుకొల్లు నీరజ, కమిషనర్ ఆదర్శ్ సురభి తదితరులు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసిన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించటం ద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకుంటారని తెలిపారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో 53వ డివిజన్ కార్పొరేటర్ శ్రీవిద్య, టీఆర్‌ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, కరస్పాండెంట్ లావణ్య, ప్రిన్సిపాల్ శ్వేత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆందోళన వద్దు..

ఖమ్మం సహకారనగర్: పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఇంపాక్ట్ ఫౌండేషన్ మోటివేషనల్ స్పీకర్ ఎం.శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం నగరంలోని నయాబజార్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అనంతరం శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి అందించిన పరీక్ష ప్యాడ్లను అందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం గాయత్రి, ఉపాధ్యాయ, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రణాళికాయుతంగా చదివితే ఉత్తమ ఫలితాలు

ఖమ్మంరూరల్: విద్యార్థులు ప్రణాళికాయుతంగా చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ఇంపాక్ట్ ఫౌండేషన్ మోటివేషన్ స్పీకర్ పి.ఐలయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని నాయుడుపేటలో గల కేజీబీవీ విద్యాలయంలో పదో తరగతి విద్యార్థినులకు జరిగిన మోటివేషన్ తరగతులలో ఆయన ప్రసంగించారు. స్కిల్స్, మెమోరి టెక్నికల్స్, గోల్ సెట్టింగ్స్, టైం మేనేజ్‌మెంట్ అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారిణి ఎస్‌కె.ఆసియాబేగం, ఉపాధ్యాయినులు సువర్ణ, మాలతి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

‘కంటి వెలుగు’ ఆకస్మిక తనిఖీ


వివరాలు తెలుసుకుంటున్న రాంబాబు

ఖమ్మంరూరల్: మండలంలోని పల్లెగూడెంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రాంబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శిబిరానికి వచ్చిన ప్రతీ ఒక్కరికీ కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి కళ్ల అద్దాలు ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. అనంతరం తీర్థాల జాతరలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. పీహెచ్‌సీ డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ దీప్తి, హెచ్‌ఈఓ శ్రీరాములు, సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ బదిలీలు ఉపసంహరించుకోవాలి

ఖమ్మంమయూరిసెంటర్: ఆర్టీసీ ఖమ్మం రీజియన్‌లో ప్రయాణికుల అవసరాల మేరకు బస్సులు నడపకుండా, బస్సు సర్వీసులను తగ్గించి డ్రైవర్, కండక్టర్లను అక్రమంగా హైదరాబాద్ సిటీకి చేసిన బదిలీలను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్యాణ వెంకటేశ్వరరావు ఆర్టీసీ అధికారులను డిమాండ్ చేశారు. వారందరికీ ఖమ్మం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ఉద్యోగం చేసుకునే అవకాశం కల్పించాలన్నారు. ఆర్టీసీ అధికారులు గతంలో 62 మంది డ్రైవర్లు, 40 మంది కండక్టర్లను, 10 మంది డ్రైవర్లను గ్రేటర్ హైదరాబాద్‌కు బదిలీ చేయడం అన్యాయమని బదిలీలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

ఆటపాటలతో కూడిన విద్య అవసరం

హార్వెస్ట్ టెండర్ రూట్స్’ వార్షికోత్సవంలో కలెక్టర్ గౌతమ్

ఖమ్మం సహకారనగర్: విద్యార్థులకు ఆటపాటలతో కూడిన విద్యావిధానాన్ని అమలుచేయడం ద్వారా వారిపై ఒత్తిడి తగ్గుతుందని కలెక్టర్ వీ.పీ.గౌతమ్ అన్నారు. నగరంలోని హార్వెస్ట్ టెండర్ రూట్స్ పాఠశాల 13వ వార్షికోత్సవం శుక్రవారం రాత్రి నిర్వహించగా సీపీ విష్ణు ఎస్.వారియర్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ, సామాజిక అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులపై ఉందన్నారు. చదువంటే పుస్తకాలు, అక్షరాలు మాత్రమే కాదని, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ భాగస్వామ్యం మరింత ఉన్నతంగా రాణిస్తారన్నారు. అనంతరం సీపీ విష్ణు ఎస్ వారియర్ మాట్లాడుతూ చిన్నతనం నుంచే విద్యార్థులకు క్రమశిక్షణ, బాధ్యతతో కూడిన విద్యనందించాలని సూచించారు. ఆతర్వాత కేఎంసీ మేయర్ పునుకొల్లు నీరజ, డీఈఓ సోమశేఖరశర్మ, హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపాల్ పార్వతీరెడ్డి మాట్లాడగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.


వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తున్నకలెక్టర్ గౌతమ్, పక్కన సీపీ, మేయర్, పాఠశాల యజమాన్యం


నృత్యం చేస్తున్న విద్యార్థులు

డ్వాక్రా మహిళల సమస్యలు పరిష్కరించాలి

ఖమ్మంరూరల్: రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా మహిళల సమస్యలు పరిష్కరించాలని, తక్షణమే వడ్డీ లేని రుణాలు ఇచ్చి బకాయిలు చెల్లించాలని పీఓడబ్ల్యూ పాలేరు డివిజన్ సహాయ కార్యదర్శి బందెల లలిత డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని ఎం వెంకటాయపాలెంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అభయ హస్తం పథకం అమలు చేయాలని, 57 ఏళ్లు ఉన్న వారికి ఆసరా పింఛన్ ఇవ్వాలని, రూ.20 లక్షల వరకు వడ్డీలేని రుణాలు మంజూరు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకురాలు కె.సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపాలెంలో ‘హాత్ సే హాత్ జోడో’

తిరుమలాయపాలెం: మండలంలోని రఘునాథపాలెం గ్రామంలో టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం హాత్ సే హాత్ జోడో యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో గడగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ కార్యక్రమాలను తెలియజేస్తూ.. బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉన్నం రాజశేఖర్, ఇబ్రాయిల్, సత్యనారాయణ, వెంకన్న, చంద్రయ్య, మోహన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

బీఆర్‌ఎస్ అధినేత, రాష్ట్ర సీఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు కేసీఆర్ జన్మదిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. స్వీట్లు పంచిపెట్టి, బాణాసంచా కాల్చి సంబరాలు చేశారు. అనంతరం తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. అంతేకాక పలు వృద్ధాశ్రమాల్లోని వృద్ధులకు, ఆస్పత్రుల్లోని రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు అందజేయడం, అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టారు. - సాక్షి నెట్‌వర్క్


కూసుమంచి: కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి


ఖమ్మంమయూరిసెంటర్: మంత్రి పువ్వాడ క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న మేయర్ పునుకొల్లు నీరజ


ఖమ్మంమయూరిసెంటర్: 50వ డివిజన్‌లో కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ రాపర్తి శరత్


తిరుమలాయపాలెం: జింకలగూడెంలో పండ్లు పంపిణీ చేస్తున్న ముస్లింలు


ఖమ్మం వైరారోడ్: బీఆర్‌ఎస్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ తాతా మధుసూదన్


పండ్లు పంపిణీచేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు


నేలకొండపల్లి: స్వీట్లు పంపిణీ చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు


ఖమ్మం వైద్యవిభాగం: బాలింతకు పండ్లు, బ్రెడ్ అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824 | రమేష్, ACO - 9059115968
ఖమ్మం ఎన్. ఉపేందర్ - 9959124151 | మధిర సిహెచ్. వీరబాబు - 9849864638
పాలేరు ఎం. రామకృష్ణ - 8522039990 | సత్తుపల్లి జి. బాబు - 7997958225
వైరా ఎ. రమేష్ - 9059115968 | టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమన శుభాకాంక్షలు అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు

ఎన్. నాగశేషు - 99122 20600
జి. నర్సింహారెడ్డి - 97054 44181
ఎన్. శేషయ్య - 99121 99148
ఎస్.కె. పాషా - 97054 44182
పి.నందకుమార్ - 90102 99957